
2361



శ్రీ ప్రబోధిని

శ్రీ కంచి స్వామియును
...సంఘమువారును
గ్రహించునటుల విన
...మూడు సం॥ భ... యు॥
తే॥............

శ్రీ కృష్ణా, గుంటూరుమండల విశ్వబ్రాహ్మణ
సమాజ పక్షమున ప్రకటింపఁబడు మాసపత్రిక.

ఇందు, నీతి, మత, సంస్కరణ, భాషా, శిల్పవిషయములు చర్చింపఁబడును.

సంపుటము. 7. } గుంటూరుజిల్లా, దుగ్గిరాల. జనవరి 1915. } సంచిక. 1.

స్వవిషయము

మహాజనసభకుగలిగిన అంతరాయము ప్రబోధినీపత్రికకు దుర్నివారమై ఒకసంవత్సరము మూర్ఛిల్లునటులఁ జేసినది. కొల్లూరు విశ్వబ్రాహ్మణ బాలసమాజమువారిచే జరుపఁబడిన సప్తమ మహాజనసభ సంజీవిన్యై ప్రబోధిని బాలికకు మూర్ఛదెలిపినది. ఈ ప్రబోధిని సప్తమ మహాజనముకో మహానందముగ దలయెత్తి మాతృరూపముదాల్చి తన బిడ్డలకు యభివృద్ధిమార్గముల ప్రబోధింప నుద్రేకపడుచున్నది. ఒక సంవత్సరము మూర్ఛావస్థయందుండుటచే బిడ్డలయెడల మిగుల ననురాగపూరితయై తన యుపదేశముల నాతురతతోఁ జేయనెంచి యుత్సాహపూరితులై గ్రహింతురని నమ్ముచున్నది.

సోదరులారా! ఈ సంవత్సరము విశ్వబ్రాహ్మణు లందఱును చందాదారులై పత్రికాభారమును వహించి కుల మాతృపూజను చేయుదురని నమ్ముచున్నాఁడను.

సహాయసంపాదకుఁడు

శ్రీకృష్ణాగుంటూరుమండల
విశ్వబ్రాహ్మణుల సప్తమ మహాజనసభ, కొల్లూరు
29, 30, 31, డిశంబరు 1914.

శ్రీ కృష్ణా గుంటూరుమండల విశ్వబ్రాహ్మణుల సప్తమ మహాసభ యీసారి కొల్లూరుపురమున జరుపఁబడెను. 13 వ సంవత్సరము సంఘ[illegible] కారములకెవ్వరును పూనుకొనకుండుటచే కులమాత [illegible] ని 14 వ సంవత్సరమున కొల్లూరు విశ్వబ్రాహ్మణ బాలసమాజమువారీసేవకు సమకట్టిరి. వెనుకంజ వేయుచున్న సంస్కారాభిమానులు [illegible] ముందంజవేయునటులఁ జేసిరి. మూలఁబడియున్న [illegible] పమున ముంగిటకుఁ దెచ్చుటకును, మూర్ఛావస్థయందున్న ప్రబోధిని తెలప్పుటకును అవకాశము కలిగెను. ఆహ్వాన సాంఘికులు బాలసమాజము వారైనను సభాకార్యములను సమర్థతతో నెఱవేర్చి భోజనశాలయందాజ్యధారా వర్షధారలుగ గురుపించిరి, సభామంటపమునకై విశాలమును రమణీయమునగు పర్ణశాలను నిర్మించిరి. పౌరుషేయ సేవాసంఘమువారును, వాలంటీర్లును మిగుల నుత్సాహముతో పని చేసిరి. విద్యార్థులును విద్యాంసులును చక్కని యుపన్యాసముల నిచ్చిరి. యువతులు సంస్కృతము, మా[illegible] తెలుపు చక్కని పద్యములను చదివిరి. ఆశుధారకవిత్వము చె[illegible] సభాకార్యములు ముగిసినపిమ్మట బాలసమాజమువారు తమ సమాజోత్పత్తి చరిత్రను మహాజనులకు నివేదించిరి. సభామంటపమును, రాజమార్గములను నుత్సాహవాక్యములుగల పతాకములు ఘనుగా కారములతో నలంకరింపఁబడెను.

సభా ప్రారంభము.

29 వ తేది సాయంకాలము సభామంటపము సుమారు 500 మంది విశ్వబ్రాహ్మణులతో నలంకరింపఁబడెను. ప్రతినిధులును ప్రేక్షకులును తమతమ

స్థానములయం దాసీనులైరి. మిత్రులును శ్రీ సచ్చిదానంద స్వామియును పెద్దమనుష్యులును నుచితాసనములందు గూర్చుండిరి. సేవాసంఘమువారును వాలంటీర్లును తమ తమ చిహ్నములను దాల్చి అచ్చటచ్చటఁ జరించుచునటుల వినయ విధేయతలతో మెలఁగుచుండిరి. సరిగా రెండుగంటలకు సభ్యులందరు భక్తియుక్తులై నిలువఁగా నిష్టదేవతా ప్రార్థనలు పఁబడెను.

ప్రార్థన పద్యములు.

ఉ. ప్రాచ్చికి నచ్చి వైదిక విలక్షణ శిక్షణ ప్రాభిగూడి లో
కోద్యయ హేతుభూత కరణోచ్చగతిం ధృతిజూపి సన్నతా
పద్యయముల్ దమించు నిరపాయకరణ్యా! సుధీశరణ్యా! సం
పద్యుతురా! కృపావిసర! బ్రహ్మము! మద్యనయమ్ము బ్రోవుమా!

చం. జగముల కన్నతల్లి; నయశాలుర పున్నెపు కల్పవల్లి, దా
ప్యోగమన పూర్వదేవ మృగజాల భయంకర సైక భల్లి, నా
వ్యగలను మాన్పగాఁదగు కృపారసవారిధివల్లి, ధ్యానసత్
దగిలిన ప్రేమవల్లి, నిరతంబు భజించెద నింపు సొంపునన్.

సీ. అనయ మేదేవిచే ననంతకాంతరములైన లోక విభాగమ్ము జోకనగును
సతత మేశక్తిచే సమ్యగ్జనన మరణాద్యవస్థల జంతు లలముకొనును
నిరత మేయిచ్ఛచే నిఖిల కారణ కార్యభారమ్ము తానయి భావ మొదవు
ననిశ మేతల్లిచే నానందకందళి పరిణతి విజ్ఞుల పాలఁబొడము

నట్టి జగదంబ నాదిమధ్యాంత శూన్య
నాశ్రితావన దీక్షా కటాక్ష వీక్ష
నతుల తరభక్తి నొదవ హృత్సరసిజమున
నాశ్రయింతు హృద్వేదిలో నాశ్రయింతు

స్వాగతము.



అనంతరము ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కందేపు వెంకటసుబ్బయ్య గారు [illegible]న లేచి మృదుమధురవాక్యములతో స్వాగతోపన్యాసము చదివిరి.

సీ. జగదంతరంగవై సాక్షిభూతంబవై సకలంబు నీవయై సంతరించి
భేదవాదంబుల భిన్నత్వ మొదవించి నీచోచ్చ సంగతి నెలవుజూపి
మీఁదు క్రిందొనరించి మిథ్యానుగమనవై క్రిందువారలమీఁదు క్రేవనిలిపి
వ్యష్టి భావంబు సమష్టిగా గయిసేసి సభ్య హృదంతర స్థాయివయి
మాదృశుల స్వాగతము గొన మరగిపట్టి
సర్వశక్తి పరంజ్యోతి సాధుమూర్తి
సమధికానంద సంభావ సారవర్తి!
స్వాగతము గొమ్ము! జగదంబ సత్వరంబ!

ఉ. కాలము శీతలంబనక గ్రక్కున మా పిలుపాదరించి, ఈ
బాలసమాజ సాంఘికుల భాగ్యము జూపుట వోలె వచ్చి నిం
డోలగమందు నిల్చిన సుజోత్తర సభ్యవరేణ్యులార! మా
లాలవనప్రసక్తిగల స్వాగతముల్ గొనుఁడీ! దయామతిన్.

గౌరవనీయులును సంఘ శ్రేయోభిలాషులును, నగుమీమ్రోల నిలచి నేడు మీకు స్వాగత మిచ్చుట మా పూర్వపుణ్యముచే లభించిన భాగ్యమని భావించుచున్నారము. మాయిది బాలసమాజము మేము బాలురము. మా సమాజము నామమె మా యల్పశక్తిని తెలియజేయుచున్నది. మాబోటి బాలుర దీనమగు ఆహ్వానమును ప్రీతితో నామోదించి కడు ప్రయాసల కోర్చి మీరిట కరు[illegible] ధన్యులమైతిమని సంతసించి మీకు కృతజ్ఞతతో వందనములాచరించుచున్నారము. మన సంఘము పలుసార్లనుండి వైషమ్యములలో జిక్కి వడియున్నది. మాహృదేశోద్ధరణ జ్ఞానసూర్యోదయమును బాగుగఁ దిలకించిన మిమ్ముబోంట్లు పట్టుదలమాత్రము సాంఘికులకు సభలయొక్క ఫలితార్థము నచిర

కాలములోనే తెల్లముచేయునని నమ్మియున్నారము. ఈసభయందు జర్చింపదగలసిన విషయములు మీకు విదితములైనను అందలి ముఖ్యాంశములను గూర్చి ముచ్చటింప నిందుకు ననుజ్ఞ వేడెదను. హిందూదేశ సౌఖ్యమే వారిసౌఖ్యమని యెంచిన శ్రీ శ్రీ జార్జి ప్రభువరునకు జయమును చేకూర ప్రార్థింప వలయును. సామ్రాజ్య రక్షణకై ప్రభుత్వమువారికి సహాయము నొసంగుచు [illegible] జేగిన హైందవ రాజుల యెడలను వారి [illegible] యెడలను కృతజ్ఞత జూపవలయును. గీర్వాణాంధ్ర భాషా విశారదులును శాంతస్వభావులు నగు ఆగు బ్రహ్మశ్రీ పండిత యలవర్తి ఆంజనేయ శాస్త్రిగారి అకాల మరణముచే మనకు గలిగిన గొప్పనష్టమునుగూర్చి చింతిల్లవలసిన వారమైతిమి. సంఘాభివృద్ధికి మూలమగు బాలబాలికల విద్య నభివృద్ధి చేయువలయును. మనలను సదా యధోగతి పాలుచేయుచున్న అతిబాల్య అతివృద్ధ వివాహములను, కన్యావరశుల్కములను తొలగించుట ముఖ్యకర్తవ్యము. గ్రంథ భాండాగారమును వృద్ధిచేయుచు దానికి దోడ్పడినవారికి కృతజ్ఞత జూపవలయును. మన ముఖ్యవృత్తియగు శిల్పము నభివృద్ధిజేయును శిల్పులను శాస్త్రపరిచయముగలవారినిగా జేయవలయును. గత సంవత్సరము మహాజనసభతోపాటు నిలచియున్న ప్రబోధిని పత్రికను నడపుటకు బాగుగ దోడ్పడవలయును. అన్నిటికంటె ముఖ్యముగ నైకమత్యమును వృద్ధిజేయవలయును. మూలనిధిని వృద్ధిచేయు మార్గము కంటక పాషాణ యుక్తముగా గొందఱు గాన్పించుచున్నది. మాతృసంఘోద్ధరణకై జూపవలసిన నభిమానము ననేకరీతులగు వోషాతుక కార్యముల నిగ్రహించుటకై వ్యయము చేయువలసి వచ్చుట కడుంగడు శోచనీయము. మూలనిధిని వృద్ధిచేయకున్నచో మన సంఘోద్దేశ్యములు నెఱవేఱజాలవు. అనునవి ముఖ్యాంశములు.

సభాధ్యక్షుని ఎన్నిక.

బ్రహ్మశ్రీ పండిత వడ్డెపాటి నిరంజనశాస్త్రిగారు ప్రేరేపించగా కొండిపర్తి వీరభద్రాచార్యులుగారిచే బలపఱచబడి బ్రహ్మశ్రీ శనగపాటి కోటయ్యాగా రగ్రాసనాధిపతిగా నెన్నుకొనబడిరి.

అగ్రాసనాధిపతిగారి ప్రారంభోపన్యాసము.

పౌరుషేయ సోదర ప్రతినిధులారా! ఆర్యసత్తములారా! నాకంటె నెన్నివిధముల నీయాసనము నధిష్ఠించుటకు నర్హులౌ వారెందఱో యిచ్చట నాసీనులై యుండ నీ యాహ్వాన సంఘమువారును సభ్యులును గూడ నన్నీ పదవియందు నియమించుటకు వారికి నాపైగల వాత్సల్యాతిశయమును, నాయందుగల పౌరుషేయ సేవారతియు మాత్రమే కారణములని నేను వక్కాణింపగలను. అర్హుడనో యనర్హుడనో పలువు రాజ్ఞాపించిన కార్యమును జేయక తప్పదుగాన వారియాజ్ఞను శిరసావహించి కించిజ్ఞుడనగు నాచేతనైనంతవఱకు వారి యభీష్టమును నెఱవేర్ప ప్రయత్నించెదను. సదయహృదయులగు సభ్యులెల్లరును నాయందవ్యాజానురాగమును జూపి, నాయందున్న లోపములను సహించి యీ మహాసభా కార్యమును సఫలముగ జేయుభారము తమదే యని మఱవక యిచ్చటి యావేళవలయు కార్యముల నన్నింటిని సక్రమముగ జరుపుదురుగాక యని వినయముతో ప్రార్థించుచున్నాడను.

నాయందు మీరింతగా నభిమానముంజూపుచు గౌరవించుచున్నందులకెంతయు కృతజ్ఞుడను. నా నియామకము మీరుచేసినదే యగుటచేత నాచే జరుగవలయు కార్యములందెల్లవిధముల తోడ్పడ మీరు నా కర్తవ్యము నొసంగినవారే యగుచున్నారు. అందువలన మీయందఱకును నా మనఃపూర్వక నమస్కారముల చెల్లించుచు, మీ యాశీర్వాదబలమును నమ్మికొని కార్యక్రమమును బూనుచున్నాడను.

స్వాగత స్వీకారము.

ఈ ఆహ్వానసాంఘికులు మిక్కిలి యాదరణపూర్వకముగ మనకొసంగిన స్వాగతము కడు హృద్యముగనున్నది. రెండువత్సరములనుండి కన్నబిడ్డలచే

ఘసాదరణమునకు పాల్పడి కృశించుచున్న కులమాతకు జేయూతనిచ్చి నిలువబె
ట్టజూచిన కొల్లూరిపుర విశ్వబ్రాహ్మణ సాంఘికు లెంతయూ మనకు వందనీయు
లు. ఈ కొల్లూరి పురము చరిత్రయం దెంతయు గణనగాంచియున్నది. సూ
ర్యుడైన నస్తమించని విశాల సామ్రాజ్యము నేలు మన చక్రవర్తిగారి యొక్క
కిరీటమున మెఱయు రత్నరాజములలో నెల్ల సామ్రాట్టయి వెలయు కోహినూర్
పుర సామీప్యమున లభించినదని చరిత్రకారులు వర్ణించియున్నారు. వే
దవ్యాళు నిలయమని యీపురము చిరకాల ఖ్యాతి వడసినది. పుణ్యజలవా
హిని కృష్ణ యీ కొల్లూరుతోడ సఖ్యముచేయుచున్నది. పూర్వపు టాంధ్రరా
వ లనేకు లీ పురమును గూర్చి గనుమను నందజాలి యుండిరి. వివిధ వర్ణము
లందారి సఖ్యతచేతను, వాణిజ్య ప్రాబల్యముచేతను. సజ్జనశ్రేణిచేతను నిప్పటికి
ని పురరాజములలో నొకటిగ నెన్నదగి యున్నది. ఇట్టిచోట మనమీ స
భ జరుపుట యెల్లరకును నానందదాయకమే. దీని కంతకును మూలకారణ
ములగు నీ పుర విశ్వబ్రాహ్మణ సాంఘికులకు మీయందరి పక్షమునను వందన
ము లాచరించుచున్నాడను.

ఆర్యవరులారా! నేనిప్పు డొక విచారకరమైన విషయమును స్మరింప
వలసి యున్నది. మనమీ సభల బ్రారంభించిన దాదిగ బ్రతిసభ యందు
ను నత్యుత్సాహమును సంఘాభిమానమును బ్రసరించుచు వచ్చినట్టియు, సభా
కార్యములందెల్ల ప్రామాణికతతో తోడ్పడుచు వచ్చినట్టియు, నిరుపమాన విద్యా
కౌశల్యముచేతను, నిరాఘాట వాక్సుధారస ప్రవాహముచేతను సభలనెల్ల రంజిం
పజేయుచువచ్చినట్టియు, శ్రీ వంగవోలు మహాసభయందు సూత్రధారిగ్గా నిలిచి
మిక్కిలి సమర్థతతో గార్యక్రమమును నడిపినట్టియు నొక తేజోమూర్తి యీ యు
న్నతాసనముల మనకిప్పుడు గాన్పించుటలేదు. ఈయాసనములందు దేనిని న
ధిష్ఠింపకున్నను నింతకంటె నుత్తమతర పీఠముల ననేకమాయన యేక కాల
మున నలంకరించి మనకందఱకును నత్యంతము సమీపవర్తియై మన హృద
యసీమలందే యిప్పుడు తేజరిల్లుచున్నవాడు. మన సంఘోద్ధారణకై తన
పావన జీవితమును, సర్వస్వమును, తీవ్రతపమును ధారవోసిన యా మహా

బాలకుడు (శ్రీ) యాంజనేయ మూర్తి అందరి హృదయసీమలందును నిలచి యున్నాడు.

ప్రాబోధ లీ యుపన్యాసపీఠమునుండి వినబడుచున్నను మనహృదయము న ముద్రితములయియుండి మన మనోనేత్రములకు విస్పష్టముగ గోచరములగుచు న్నవి. సర్వమునకు సారభూతమగు నొక్కదానిని చేర్కొనెద. కా లానుగుణ్యమగు విద్యాబలమును సంపాదించి స్వశ్రమములచే మీ పురోభివృద్ధిమార్గ ముల స్థిరముగ నిలచు శత్రువుల జయింపుడను నదియే. దీనికొరకై వారి జీవిత కాల మంతయు వినియోగించియున్నారు. మరణకాలము వరకును విద్యా వ్యాపకము విడువలేదు. తుదకు తన యనంతరమును విద్యావ్యాపక కా ర్యమునకై తనచేనైన వసతిని గల్పించెనుగదా? దానిని బలపఱచుట సాం ఘికుల విధి.

పూర్వ పరములు.

ఏ సంఘాభివృద్ధి కార్యములును పూర్వస్థితి ననుసరింపక కొనసాగవు. పూర్వస్థితి చక్కనిదై ప్రస్తుత దశయు మంచిదైనయెడల నచిర కాలముననే పురోభివృద్ధికార్యములు నిరాఘాటముగ సాగగలవు. లేక పూర్వదశయోగ్య మై ప్రస్తుత స్థితియందు లోపము లున్నను నిష్కల్మషకార్యశూరులు కొంద రు గలరేని సాంఘికులు పెక్కుండ్రు వారికి దోడ్పడురేని పురోభివృద్ధి సులభ ము. లేక పూర్వస్థితి యధమ మైనను నుత్తముల చరితల గమనించి వృద్ధికి రావలయునను సంకల్పము. సాంఘికులనెల్ల ప్రవృత్తియందు జొన్పినచో వారి యభివృద్ధియు శీఘ్రముగ లభింపగలదు. సదా పరుల పోషణవలన నట్టిసంఘము లభివృద్ధిగాంచవలయును. సాధారణముగ నిది యసంభవము. ఎక్కడనో అమెరికాదేశమున మాత్రము పరోపకారధురీణులగు కొందరి పూ నికవలనను, సహనప్రయత్నములవలనను పూర్వ ప్రస్తుత యున్నతిలేశమును లేని నీగ్రోలు ఉచ్ఛదశకు దేబడుచున్నారు. అమెరికనులు కేవలము పశుప్రా యులుగ నున్న నీగ్రోలను విద్యాభూషితులుగ నొనర్చుచున్నారు. ఇది య న్నిచోట్లను సంభవము కాజాలదు.

ఇప్పుడు ప్రపంచమునంతను తమ తేజమున ముంచివేయుచున్న ఆంగ్లేయులు ప్రపంచచరిత్రమున కడు స్వల్పకాలముగ గణింపబడు మూడు నాలుగు శతాబ్దములలో ననాగరికదశనుండి మహోన్నతదశకు వచ్చియున్నారు. వారి నిర్మలహృదయములును, పరస్పర విశ్వాసమును స్వస్వత్వ పోషణమున దీక్షాపరతియు, అకలంకమగు సంఘాభిమానమును వారి నున్నతస్థితికి దెచ్చినది. మహాసముద్ర ప్రపంచకముచే నావృతమగు సామ్రాజ్యమును గానుతాపముతో డనేలు ఆంగ్లేయులు పరోపకారధురీణులు. ఇతరు లుచ్ఛదశకు వచ్చియుండిన నోర్వలేమి నందరు. స్వప్రయత్నములచే నన్యులగు ప్రజకు వారు సదా తోడ్పడుచుందురు. వీరిపాలనమున సమస్తసంఘోపసంఘములవారు ప్రయత్నకలితులైరేని యభివృద్ధినందగలరు.

నేను పైన చేర్కొనిన వివిధదశాంతరములకును దార్కాణములు ప్రపంచమున ప్రస్తుత చరిత్రయందే మిక్కిలిగా గలవు. ధీయుతులగు మీకు నా నిన్నెల్ల వర్ణించి చెప్పుటయనవసరము. కాలమును జాలదుగదా! కావున మనయవస్థయెట్లున్నదో విచారింతము. ఆర్యులు చిరకాలము క్రిందటనే హిందూదేశమునకు రాకపూర్వమే నాగరికము నంది యుండిరని చెప్పవచ్చును. వారి కీశ్వరసేవ, జాతీయ లక్షణమై వెలసినది. వారియందలి యెట్టి మహాచ్ఛక్తులు పరిణామమందెనో వానినెల్ల దేవారాధనలందు వినియోగింపుచు వచ్చిరి. పావనతరమగు శిల్పవిద్యయు నటులనే వినియోగింపబడి జ్యోతిర్గణితము, అంకగణితము, అక్షరగణితము, చిత్రరూపఖననము, చిత్రప్రస్తరఖననము వివిధవాహనరథాలయనిర్మాణములందు మనవారిని వైశద్యకలితులనుగ జొనర్చినది. విద్యలందు మెలగు మనుమయాదులు తమయుత్తమానవిద్యలనార్జించిన యనేకవిషయములను పావనవేదములందు బొందుపఱచియుండిరి. వేదములను, నుపనిషత్తులను, మానసారము మొదలగు గ్రంథరాజములను విమర్శనజ్ఞానముతోడ పఠించువారికీవిషయము విశదమే. పూర్వము చిత్రకళలు, ధర్మశాస్త్రములు, వేదములు, మిక్కిలి మైత్రిచే వెలసినవి. ఈసంజ్ఞాత్రయమును సాధించినవారికే ఆచార్యులు అనగా గురువులు అను సాంకేతికనామము వాడబడుచుండెడిది. ప్రస్తుతము మన సం

షముద్వారా పోషనమూర్తులగు మను మయాదుల సంతతియని తెలుపుచుగా విశ్వబ్రాహ్మణులను వారి యాచార్య బిరుదాంకమును ధరించుచున్నారు. గాని నేడెక్కడాయు చందముగా నీ బిరుదులు పరిణమించుచున్నవి. ప్రతి యాకారుమునకును గోత్రమున గొన్ని బిరుదులు నిర్ణయింపబడియున్నవి. ఆ బిరుదులను నిర్వహించుమవారే సర్వజ్ఞమగ నట్టియధికారములకును నర్హులనుటు సహజమగును ఇట్లనుటచేత పూర్వగౌరవ స్మరణకారణములగు సంజ్ఞలను పొందవలయునని నా మతము గాదు. నామానుగుణ్యమగా చరితలచే వెలయు ప్రయత్నించుట ధర్మమని నా మనవి. ఈ సందర్భమున నాకొకయంశమును దెలుప నెంచెద. మన సాంఘికులున్నతోద్యోగములందంతగా లేరు. పితరులు కాలానుగుణ్యస్వభావులు. కావున నవ్యాజప్రేమమునాని మన పితరులను నిష్పక్షపాత బుద్ధితోడను, సద్బుద్ధలతోడను వెల్లడింపరు. స్వప్రయోజనము లేక మన మున్నరీతి నవ్వారీతి గాన్పింపదు. ఇందుకు దార్ష్ట్యముగా ఆచార్యనామము ఆర్యులలో బ్రాహ్మణులు వాడుకొనవలయుననియు, ఆసారియను అరవ భాషాపదము విశ్వబ్రాహ్మణులు వాడుకొనవలయుననియు, దొరతనమువారభిప్రాయమును వెల్లడించిరి. ఈ యభిప్రాయము మనవారికెంతయు శోచనీయముగా గాన్పించుచున్నది. దొరతనమువారట్లు చేయుటకు కారణ మేమైయుండును. మన సాంఘికులయందున్న నిరసనభావముగాని, అనాదరణముగాని వారు వహించియుండరు. నిష్పక్షపాతమునకును, సర్వసమత్వ వర్తనమునకును, పేరెన్నికగాంచిన మన దొరతనమువారొకరుల నెన్నడును గావింపరు. ఈ ఆచార్య నామవిషయము మతసంబంధమైనదనియు, మన సాంఘికులకు ప్రీయుత రాంశమునియు, నిర్లుప్త ఘాషాపద్ధ్రతిమును చేయబడిన మార్పు తెలుపున సవత్యముగ నున్నాసరణను గల్పింపబడుచున్నదనియు, మనవారిలో దొరతనమువారికి చెప్పగలవ్వారు లేకైరి. ఇతరుల కావిషయమున జోక్యము లేదగుచ్చో. కావున నీయంశమును విశదముగా దొరతనమువారికి మహాజనసభవారు తెలిపిరేని వారు న్యాయముగలిగింతురని నా నమ్మకము.

మన ప్రస్తుతస్థితి గాంచి విచారముతోటుకై మలుపుపము. ఆదియందున్న స్థితియందున్నవారి ప్రస్తుతగతి కెట్లు వచ్చిరని కాలచక్రము సర్వదా యొ

కరీతిననుండెను. ఆర్యసంతతి మహోన్నతదశ రానురాను క్షీణించినది. ప రస్పరవైరములు సంఘోపశాఖలను గాంచినవి. వీనికి వయసుముదిరిన కొలది దృఢకృత్రిమములై పోయినవి. దేశము పరులపాలైనది. దేశాచారములను వి స్మజపితృక్రమము గలవారు పాలకులైరి. అప్పటి కనుకూలముగ నానా సం ఘములందును నానావిధములగు మార్పులు సంభవించినవి. పిదప దానికి భిన్న మగు నాగరికముతోడ సంసర్గముగలిగి క్రమముగ జీవనోపాధికై ప్రయాసపడవల సివచ్చినది. అట్టియెడల విశ్వబ్రాహ్మణసంఘమువారలు అనేకులయినవారు నూ తననాగరికులను హితవగు చిత్రకళలను సంపాదింపను, వారి యాచారానుసా రముగ తమ వైశద్యముల మార్పుల గల్పింపను నేర్చిరి. ఈ సందిగ్ధస్థితియం దు సామాన్యవిద్యను దీనితోపాటు వేదాధ్యయనాదులను గొంతవరకు విడచిరి. రానురాను దేశమును వివిధదేశీయులు, విదేశజాతులవారును వేరువేరు కాలములం దు వశముచేసికొనుట దేశీయనాగరికమును పలువిధముల మార్పులు వచ్చెను. ఈ కల్లోలమున జిక్కి తమ విద్యలం దభిమానమును గోలుపోయినచే విశ్వబ్రా హ్మణులు వాసికెక్కిరి. ఎప్పటి దేవాలయముల కాదేశము శిల్పములలో బనులను ప్రస్తుత నాగరికమున కనుపడు శిల్పములు వారి స్వదేశమున ప్రబలియుండుట యే కారణము. పాశ్చాత్త్య నాగరికము నేటి సామ్రాజ్యమున బడిన స్వదేశరా జులును వారివెనువెంట ప్రజలును పరదేశాచార వేషభాషల ననుకరింప దొడగిరి. కావున మనవారికి ప్రస్తుత సంఘస్థితిని, దేశకాలపాత్రము లుగ్రహించి మార్పుల నందనగాని పూర్వస్థిత్యున్నత్యమును దెలిసి సంపాదింపజాల ము. ప్రస్తుతము పెంపొందుచున్న దేశీయులను విభిన్నవర్గములవారిగ జూచి బాధ లింపుడు. వారిలో కాలానుగుణ్యముగ మారుచున్నవారే యున్నతికి వచ్చుచు న్నారు. ఇక కాకులమున బ్రాహ్మణుల మనుకొనువారందరును కాలానుగు ణ్యములగు పూర్వాచారముల విడుచుచు, ప్రస్తుత దేశస్థితి కనువగు పద్ధతులందు ప్రవేశించుచున్నారు. వారు చేయుపనియని వ్యక్తియే లేదు. అట్లనె క్షత్రి యులును నూతనవిద్యల నభ్యసించుచున్నారు. గోత్రమును జన్మధర్మముగ వా దించు కమ్మవారు, రెడ్లు, వెలమవారు మున్నగు సంఘములవా రసేనులు వ్య వసాయమును, నుద్యోగములను, వర్తకమును చేయుచు పెంపొందుచున్నారు.

వైశ్యసంఘమువా రనేకు లుద్యోగములం దున్నారు. న్యాయవాదులుగ ను [illegible] పరదేశములకేగి శిల్పములనేర్చుకొని వచ్చుచున్నారు. శూద్రసం[illegible]ము వైద్యవృత్తుల నన్నింటి జరిపుచున్నారు. ఈస్థితి దేశకాల పా[illegible]లోనికి రాక తప్పదు. గావున సంఘగౌరవమునకు భి[illegible] మార్గములను మాన్పుకొనుట మనకును ధర్మము. అది పరమధర్మ[illegible] చెప్పుచున్నను. దానిని సంగీకరింపక మన మింతవరకును నికృష్టుల పాలగుచుంటిమి. [illegible] మార్గముల విచారించి నిర్ణయించుట యీ మహాసభ్యుల కర్తవ్యము. ఇప్పటికి జరిగిపోయిన యీ సభలందును కొన్ని మార్గములు నిర్ణయింపబడినవి. కాని సాంఘికుల యుపేక్షవలనను, మార్గాంతరములందసహనము వలనను, కొందఱి కృత్రిమము వలనను పూర్ణఫలము నందజాలకుంటిమి. ఇతర సంఘములకు విఘాతము గల్పింపని స్వసంఘాభివృద్ధి కార్యములకన్నింటికి నితరుల ప్రోత్సాహము నయితము గలుగు నీకాలమున మన మభివృద్ధి పొందమేని భావికాలమున దుఃఖముల పాలగుదుము.

మన దేశీయులు పరతంత్రతవలన చిరకాలమునుండి స్వప్రయత్నశీలతను మఱచియుండి, కొంతమంది యటుల గావింపనున్నను వారికి ప్రోత్సాహము తక్కువగ యుండెను. అందువలన నుదరపోషణమాత్రముతో బ్రతివాడును తృప్తిపొంది తదితరమును పరదేశస్థులకే వదలిరి. అట్టిజీవితమే సుశీలతకు చిహ్నమని భ్రమింపనయ్యెను. శ్రమపడిపనిచేయుటయు, చేతిపనులచే జీవించుటయు, నీచమని ప్రజలు భావింపసాగిరి. సోమరితనమును, పూర్వార్జితముల ననుసరించి మనో[illegible] గౌరవనీయములని యెంచబడెను. గావున నీవృత్తి[illegible] యుపచారములచే జీవించుటమాన్యతరము లాయెను. అప్పటికే [illegible] కర్మవిద్యలం దనాదరణము వచ్చినది. కర్మవిద్యలందు జరిగెడువారికి [illegible]. పరదేశ వస్తు [illegible] దేశమంతటను నిండియున్నది. అన్యదేశములందు కర్మవిద్యలం జరించువారు [illegible]నుండ మన దేశీయులు దరిద్రదేవతకు [illegible]బిడ్డలైరి. ప్రస్తుతము మన దేశము నేఁడు ఆంగ్లేయుల సాహాయ్యము వలన [illegible]వివరింపబడిన దురభిప్రా

యములు కొంతవరకు తగ్గుచున్నవి. రాజకీయోద్యోగ సంబంధముగలిగినయెడల కర్మవిద్యలందు అభిజాత్య దుర్గర్వమును వీడి అయోదారు శిలా కర్మ ప్రవృత్తులందు ఇంజనీరింగు డిపార్టుమెంటను అన్య దేశీయు నామమున సంచరించుటకు అంగీకరించుచున్నారు. ఇది సర్వ సామాన్యమైన విషయమయినను అట్టివిద్యల జన్మవృత్తులుగ గల మనవారు మాత్రము మహా దుర్గమున ద్రొక్కి బాధపడ చూడనున్నారు. కొలది కాలమునుండి స్వదేశీయోద్యమము పేరట కర్మవిద్యల ప్రోత్సహించు ప్రతిష్ఠాపనలు కొన్ని యేర్పడినవి. వానియందును మనవారు జోక్యమును కలుగజేసుకొని ముందంజ వేసినట్లు గాన్పించదు. ఇందుకు కారణము విద్యా విహీనత. స్వదేశీయోద్యమ మనునది మనదేశ పరిశ్రమ కానస్థను విమర్శించి దాని నభివృద్ధి పరుపజూచు విద్యాధికులచే నెలకొలుపబడినది. అటువంటి వారితో పరిచయములేని మనవారు వారి కుపకరింపక స్వలాభమును గూడ సమకూర్చుకొన గలవారు కారైరి. కావున కర్మవిద్యలందు సాంప్రదాయికానుభవము లేనివారు కేవల విద్యావంతుల బోధల ననుసరించి చరింప బూనుటచేత నీ స్వదేశీయోద్యమమునకు నాశించినంత ఫలము లభింపదయ్యెను. అట్టివారితో సహజకర్మ విద్యా కౌశలముగల మన సాంఘికులు చేరిన దేశోద్ధారణక్రియలం బాలుగొనిన ఘనులయు స్వలాభము నొకకూటనే సమకూరి యుండును. అటుల గావించుటకు కొంత సామాన్య వాఙ్మయ విద్య యవసరము.

ప్రస్తుతయుగమున పరిశ్రమలు ప్రకృతి శాస్త్రానుసారముగ వృద్ధమానములు చేయబడుచున్నవి. అట్టి శాస్త్రజ్ఞాన గ్రహణమునకు ప్రాయానంత సామాన్య విద్యనైనను మనము సంపాదించి తీరవలయును. శాస్త్రజ్ఞానము అనగా సిద్ధాంత పరిచయము గలిగియున్న పరిశ్రామిక విద్యను గౌరవము మెందును. మరియు నిక్కువమైన యభివృద్ధికి నయ్యది యే ప్రబలమార్గము. కొలది కాలములో జాపను దేశము నిరుపమాన గణనందుటకు విద్యాధికులచే సేవింపబడిన పరిశ్రమలే మూలము. శాస్త్రపరిచయము గల యువకులచే సమస్త పరిశ్రమలును సేవింపబడుటచేత జర్మనీవ్యాఘ్రము మిప్పుడు శత్రుబృందమున కెదురై యింతకాలము నిలు

దాగలుగుచున్నది. తుదకు జంగము నిక్కువ్సైనను యుద్ధసామగ్రినిరచించుటలో గలనిపుణత్వము శత్రువులచేత సహా జర్మనులు మెప్పుల బడయుచున్నారు. యుద్ధోపకరణ ప్రశక్తి మన కిప్పుడు ప్రసంశాంసము గాకున్నను వారి పారిశ్రామిక శ్రీవృద్ధి, విధానమును మనము గమనింప వలసిన వారముగా నున్నారము. జర్మనీ ఆస్ట్రియా దేశములనుండి మన దేశమునకు లక్షల కొలది రూపాయల విలువగల లోహపు పోతపోసినవి, గొలుసులు, ఫ్రేములు, నానావిధములగు సామాన్యాభరణములు దినదినము దిగుచున్నవి. అయ్యవి మనవారు చేయుచు దేవతా విగ్రహములను సయితము పారవేసినవి. కాశీ నుండియును జర్మను దేశమునుండివచ్చిన యున్నపూర్ణా విగ్రహముతో మనకు బూజా ద్రవ్యములగు గతి పట్టినది. ప్రకృతి శాస్త్రజ్ఞానమును పరిశ్రమలకు దోహదము చేసి పరస్పరసహాయమును సమానస్త్ర సంపదలుగ జేసి జర్మనులు విరివిగ దేశము వశము లే దీనికి కారణము. జర్మనీదేశము స్వతంత్రతోడ మెలగుచుండిన దేశములచేత మనయొక్క వానినాపి మనదేశీయ పరిశ్రమలను ప్రోత్సహింపదగును. ఇప్పుడు యుద్ధఘటనచేత జర్మనీ ఆస్ట్రియా దేశములు శత్రుస్థానము లయినవి కావున దొరతనమువారును దేశీయ పరిశ్రమల నభివృద్ధిచేయ జూచుచున్నారు. జర్మను దేశపు వస్తువులు మనదేశమునకు రాజాలవు. ఈ సమయమును కనిపెట్టి దొరతనమువారి ప్రాపున విద్యల మని జూపి మన దేశీయ పరిశ్రమలకు దోడ్పడితిమేని మనమును బాగుపడుదుము. దేశమునకు నుపకారము చేయుదుము. లేదేని మనము నెప్పటియట్లుండ దేశమును జర్మనువస్తువులుగ మారుగ జూపను, అమెరికా ఇంగ్లాండు దేశ సంపదలను. కావున పరిశ్రామిక జీవనము గద్యమను భ్రమను విడిచి మన సాంఘికులు ప్రాచ్యపురుషులకంటెనోపుగ వివిధ పరిశ్రమలందు ప్రవేశించి యున్నతికి వచ్చుట యుక్తము. అందుకు వలయు శాస్త్రజ్ఞానమును సంపాదింప గడగుటయు ప్రథమ ధర్మము. మన దేశమం దెల్ల నిండియున్న మోటారుబండ్లు, సైకిలులు, విద్యుత యంత్రములు, శకటములు మొదలగువాని నిర్మాణ రహస్యములు నేర్చి వానిని మరమ్మతు చేయుటయు, చిత్రలేఖనమును, చిత్రవిచిత్రజాల నిర్మాణము నేర్చి మార్గములు మన జీవనోపాధిని గడించుటకు దోడ్పడ గలవు. ఒక్కసారిగా పరదే

శిల్పములందు ప్రకృతిశాస్త్ర విజ్ఞానములయందు, [illegible] నాయకులను; [illegible] [illegible] ప్రాంతీయ [illegible] [illegible] [illegible] ఈ [illegible] [illegible]

ప్రస్తుతము [illegible] దేశస్థులు [illegible] మన ఆంధ్రభాషా [illegible] [illegible] [illegible] పరిశ్రామిక [illegible] [illegible] [illegible] ప్రకృతిశాస్త్ర [illegible] భాషా [illegible] లభింపగలవు. నేటి సింహళము మొదలగు నూతనదేశముల వారును [illegible] పరిశ్రామిక విజ్ఞానము నంగీకరించినదేని యాంధ్రభాషా పరిషద యొక్క ముఖ్యకర్తవ్యము గదా!

ఇదియును గాక యీదేశము వివిధ జాతీయ భాషలుగ భిన్నమై యున్నది. ఇట్లుండ యున్నస్థితి దాయికమును బుద్ధిశాలులు గమనించి యైకమత్యమునకై ప్రయత్నములు చేయుచున్నారు. తత్ప్రయత్నముల వలన వివిధ వర్గములందు కొన్ని యుపశాఖ లద్వితీయముగ నైకగాని పూర్ణముగ నైకభావము గల్గుట రేపు నేడు లభించునను నాశ లేదు. ప్రవక్తల వలనను దొరతనమువారి పాలనా విధానము వలనను నానా జాతులకును పరస్పరసహాన మేర్పడుచున్నది. కాని యవ్యాజముగ బరసంఘములకై పాటుపడు మహానీయు లింకను దలయెత్తుట లేదు. కావున మన యభివృద్ధికై పాటుపడుటకు, పరనిర్భేదముచే మనల జూచుచు రాజకీయ సాంఘిక విషయములందు [illegible] [illegible]. [illegible] రాజులందురేని యయ్యా జరిగెడు మహోపకారముగ నెన్నదగును. శ్రీకృష్ణా గుంటూరు జిల్లాలందు వసించు విశ్వబ్రాహ్మణులలో నాక్రూరు [illegible] [illegible] [illegible]నవారు లేరు. ప్రవేశ పరీక్షయందు చేరినవారిని ప్రోత్సహ [illegible] నే యుండగును. హిందూ జాతి యందలి యుత్తమసంఘములలో విద్యా[illegible]మున మనంతహీన్యమున నున్న సంఘ మింకొకటి కలదని నూహింపజాలము. ఇట్టి హీనస్థితిని బాపుకొనుటలో దోడ్పడుటకై సగముజీతముల నిప్పుకొనుట విద్యాగరవ సౌకర్యమును మన సంఘబాలుర కొసంగుడని దొరతనమువారికి విజ్ఞాపనముల నంపియుంటిమి. వారును సమ్మతియైరె మన సంఘస్థులకు తెలుపుదు[illegible] [illegible] ప్రోత్సాహముల [illegible] ముఖ్యో

ద్యోగులకు తర్ఫీల బంపినయుల దొరికినది. తుద కట్టిసహాయమున కర్త్యల ను దైన్యస్థితిలో లేరుగాన సాయపడమని దొరతనమువారు తెలియజేసియున్నారు. దీనినిబట్టి మన మెంతేని యూహింపవలసియున్నది. మనసంఘము కంటె నవీనపుడుంగులు విద్యావంతముగనున్న సంఘములవారికై దరఖాస్తుమొన్నమున్నను జీతములు లేకుండ బనిచేయుకొనిన విపతినొసంగిన దొరతనమువారేల మనయెడల సానుభూపము జూపట్టి మనలగూర్చి వారు చేసిన విచారణలందు వ్యాజ్యపేషమును జూపి మనకెంతో లాభకరముగా వ్రాయువారు కొనవగుటే గాక నిజస్థితినిగూడ వెళ్లడించువారు తగినంత లేరని స్పష్టమగుచున్నది. ఈ విచారణములందు దొరతనమువారికి దోడ్పడవలసినవారందరు నన్యసంఘములవారేయైరి. మన సాంఘికుడొక్కడును లేడయ్యె. ఈస్థితిని దొరతనమువారికి దెల్లముచేసి ప్రత్యేకము సత్యనిర్ధారణకై సమర్థుల నియమింపుడని వేడుకొనుటకైనను దగినవిద్య మనకు లేదయ్యె. ఇటీవల గవర్నరుగారు మన ప్రాంతములందు పర్యటనముగావించిరి. అనేకసంఘములవారు శ్రీవారిని దర్శించి తమ వాంఛితార్థముల దెలుపుకొనగల్గిరి. శ్రీవారి స్వభాషలో మాట్లాడి మన సంఘస్థితిని దెలుపుటకై నలుగురైనను గనుపు నియమింపగల భాగ్యము మనకు లేకపొయ్యె. ఈవిషయములను మీరు చక్కగ గమనించితిరేని యిక్కాలపు పూణభాషా వ్యవసాయముమన సాంఘికుల కెంత యవసరమో మీకు తెలియకపోదు. ఆ భాషరాయు మనవారుపడుచున్న పాట్లు మీకు విశదము కాకుండ లేదు. కావున మీరెల్ల సదయాత్ములై మనబాలురలో కొందరిని పూణభాషా విశారదులనుగ జేయగడంగుడు.

కొందరికి విద్యగరపు నంశమీ మహాసభలో ప్రశంసనీయమా యందు [illegible] దము ప్రత్యుత్తర మొసంగగలదు. వృత్తులునశించి క[illegible] మనవారి కడుపునబుట్టిన కారణమున మనసంఘబా[illegible] నసతిలేనివారైయున్నారు. వారికొఱకై సంఘీభాషములతోడ పనిచేసినగాని వారికి విద్యగరపు మార్గములేదు. శ్రీమంతులుగనుం

డిన సంఘములందిట్టి ప్రయత్నములు విరివిగ జరుపబడుచు నట్టి సంఘములందలి దీనులు బాగుపడుచున్నారు. మన మందిరమును నైకమత్యముచే బలిగితిమేని కొంతటి విద్యాకేవలముఖమయినను సెకంబులేకపోవు.

సంఘాభివృద్ధికి వలయు విద్యాభ్యాపకము మున్నగు వానికి వలయు ధనమును సులభపద్ధతులతో సాంఘికులవలన సేకరించుటకే మన మూలనిధి యేర్పరుపబడి యున్నది. ఎంత పేదవాడైనను రూపాయి తాను సంపాదించినప్పుడు దానిలో దమ్మిడీని కుల మాతృపూజకై ధర్మమిచ్చుటకు గష్టముగ భావింపడు. ధనికులును సామాన్యులును రెండువందల యాదాయమును బొందినప్పు డొక రూపాయ నీయలేకపోరు. ఈగణనయు నతికష్టమును ప్రయత్న మనవసరము. ప్రతివారును తమ కెంత సంపాదన వచ్చియుండుననను భావమునను సరించి సుమారుగా రూపాయికి దమ్మిడీ నీయవచ్చును. ఇంత సులభమార్గ మేర్పడినను సాంఘికు లీపద్ధతి నాదరించలేనిచో [illegible] స్థాపించిన మూలనిధిని నిరర్థకముగ నుంచిరి. [illegible]. స్వకులాభిమానము మనకే యింతకొదువగానుండ నితరులు మనకులమును నిరసించిరన వింతయా? స్వగౌరవము నెరుంగనివారిని పరులు మన్ననార్హులుగ గణింతురా? మనవారికి స్వకులమునందు గృత్రిమాభిమానమేగాని స్వచ్ఛమయిన యభిమానము లేదు. స్వజాతీయ విషయములందు నిర్మల హృదయములు మనకు గలుగు పర్యంతము మన మభివృద్ధి నొందజాలము. పరుల యెగతాళికి పాత్రులము కాజాలము. కావున మీరెల్లరు నీమూలనిధిని బలపరచుటకై వినిర్మలోత్సుకతను బూనెదరుగాక.

మన సంఘాభ్యున్నతికి నుద్దేశింపబడు ననేక విషయములను సాంఘికులనాదరణతోడ జూచియున్నారు. మన సాంఘికావస్థను దేటతెల్లముగ జూపును పూర్వోన్నత్యమును ప్రకాశమునకు దెచ్చి యుత్సాహము గల్పించును పురోభివృద్ధి మార్గముల నిర్ణయించుటలో పలువుర యభిప్రాయములను సమకూర్చును నింతింతనరాని యుపకారమును జేయుచున్న ప్రబోధినీపత్రికను మూలబడునటుల జేసిరి. అయ్యయ్యో సముపమాన కులాభిమాన దురంధరులును, సద్విద్యానిధులు

సకలగుణ ఖనియు, అనుభవశాలియునగు శ్రీ శ్రీ వడ్డెపాటి నిరంజన శాస్త్రి గారిచే నెలకొల్పబడి మాన్యతరలీల నడుపబడుచు వచ్చినది. కొంతకాలమునకు కొందరికి ప్రబోధిని ప్రచారము శ్రీ శాస్త్రిగారిని శ్రీమంతునిగ జేయుచున్నదను దుర్భ్రమ కలిగించినది. దానివలన వారికి లాభము కలిగిన దనుమాట యసత్యము. ఒకవేళ గలిగినదే యనుకొందము. చక్కగ బాగుపడి యొక కుటుంబమునకు సేవజేసినవాడెంతయు సుఖించును గదా? అతడొకింత నేర్పరియైనచో ననేకరీతుల నానందమును గల్పించుకొనును గదా? అట్టివాడు మన కేదేని యుపకృతి జేసినచో వానిని సత్కరింతుము గదా? దానివలన వానిపై మత్సరమూనుట ధర్మమా? ఇది యట్టులుండ అనూన విద్యాకలితులును, అవ్యాజానురాగపూరితులునునై ఒక కుటుంబమునకేగాక విశాలాంధ్రదేశ వాస్తవ్యులగు విశ్వబ్రాహ్మణుల యందరి కుటుంబములకు నుపకృతి సేయు నర్చిన శ్రీ శాస్త్రిగారికి మనము చేసిన ప్రత్యుపకార మేదియో చూతము. మున్ముందు గృతఘ్నత్వంపు ప్రోత్సాహము నొసంగుట. వారి నుద్రేకపూరితులుగ నొనర్చుట. సత్కార్యముల వీడునటుల బలాత్కరించుట. సంఘసేవా దురంధరునిగ గావించుట. నీచంపు మత్సరమును బూనుట. అవ్యాజమగు సంఘాభిమానముతో వారు గావించు సంఘకార్యములకు విఘాతములు గల్గించుట. వారికి విషాదమును గల్పించుట. మనమందరమును భంగపడుట. ఇవియేగదా ఫలములు. ఇట్టికృత్యము లింకే సంఘమువారైనను జేయుదురా? సందేహమే? కాదు అసంభవమే!

పోనిండొక్క మానవుడు నొక్క కుటుంబమును భంగపడిన భంగపడును గాక. ఈ ప్రబోధినిని శ్రీ కృష్ణా గుంటూరు మండల విశ్వబ్రాహ్మణ సమాజాధిపత్యము క్రింద దీసుకొమ్మని గణుకు మహాసభలో మనవారెల్లరు తీర్మానించిరిగదా? ప్రత్యేక సహాయనిధికై చందాల వాగ్దానము చేసిరిగదా? క్రొత్తక్రొత్త చందాదారుల నేర్పరచుటకై పాటుపడుదురని గదా? ఆ చందాదారు లెక్కడ? ఆ వాగ్దాన ధనమెక్కడ? మీదుమిక్కిలి ఈ ప్రత్యేకనిధికై చేసిన వాగ్దాన ధనముకొరకు వ్రాయబడిన లేఖల కచ్చులైన సంపాద్యము గాదయ్యె. అందువలన సంఘనిధికి దాదాపు మూడువందల రూపాయలు నష్టము వచ్చిన

వి. అయ్యో! ఇంత శోచనీయావస్థ ఏసంఘమునకైనను గాన్పించునా? శూద్రసంఘము లెవ్వేని యున్నను, వారికిని నిట్టిపాటు రాకుండ నీశ్వరుడు గాచుగాత.

గడచినదానికి చింతించిన లాభమేమి? గతజల సేతుబంధనమును విడచి యీప్రబోధిని పత్రికారత్నమునకు పునర్జీవ మొసంగుటకు సభ్యుల వేడుచున్నాను. విద్యాభ్యాస సౌకర్యములగూర్చియు ఆచార్యపదమునుగూర్చియు వేవిధములు ప్రబోధినియందున్నయెడల దొరతనమువారికి తద్వారా మనమొఱల దెల్పియుందుము. ఆపత్రిక లేకుంట మనకు సమస్తోపకరణ సన్యాసము చేసినట్లున్నది. కావున ధీయుతులును, అభిమానవంతులునగు నోసభ్యులారా! ప్రబోధినికి ప్రబోధముగల్పించి సంఘమున కుపకారము సేయుడు.

ఈ మహాజనసభవారాదరణయందు పెట్టి రెండువత్సరములుమాత్రము సాగించిన మరొకవిషయముగలదు. శిల్పవస్తుప్రదర్శనము. దానినిగూడ సాంఘికుల యాదరణ లోపముచేతనే బాగుగ కొనసాగింపలేకున్నారు. మహాసభ్యులారా! స్వసంఘాభివృద్ధికై అనగా మన బంధుకోటి లాభముకొరకై యాచరింపపనులలో స్వల్పసహాయము జేయజాలని మన మెవ్వరికి సహాయము జేయగలము! యీ మహాభారతసంఘమున నేసంఘమువారు మనవలన లాభమునందనాశింపగలరు? అట్టియాశ లేనిచో బూర్వ మెవ్వరో మహోపకారము చేసియుందురనియు, వారిసంతతివారమనియు మాత్రము చింతించి మనల కెవ్వరుపకృతిసేయుదురు? పరోపకార మితరుల యుపకృతికి పాత్రత నొసంగును. పరోపకారము చేయజాలుటకుముందాత్మపోషణ శక్తిమాత్రమైనను కలుగవలయును. మనమీ ప్రథమ సోపానము గడువలేదు. మహాజనులారా! నా మొఱాలించి శిల్పవస్తు ప్రదర్శనమును బలపఱుపుడు. తిరిగి నెలకొల్పుడు.

ఈసందర్భమున మరొక మనవిచేసెదను. ఆధునికమార్గముల ననుసరించి శిల్పప్రచారమును జేయుటకై మన కత్యంత సమీపమున నొక కళాశాలఏర్ప

డి యున్నది. అది స్థాపింపబడి 5 వత్సరములైనను మన సాంఘిక బాలురు దానిలో ప్రవేశించి విద్యగరచుట లేదు. బందరునందలి ఆంధ్రజాతీయకళాశాలను గూర్చి నేనిప్పుడు ప్రశంసింపుచున్నాడను. అక్కడ కమ్మరము, వడ్రము, యంత్రనిర్మాణము, చిత్రరచనము, నేస్నీనియంశములు సాధారణ వాఙ్మయమునకు తోడు జేసి నేర్పుచున్నారు. ఆకళాశాల దొరతనమువారి యనుమతిని ఆదరణమును బొందియున్నది. దొరతనమువారా కళాశాలకు విరాళముల నొసంగుచున్నారు. భారతపుత్రరత్నములలో నెన్నికగాంచినవారును ప్రన్నత న్యాయపీఠస్థులగు న్యాయమూర్తులు ఆకళాశాలను దర్శించి విరివిగ ధనసహాయమును గూడ నొసంగియున్నారు. మొన్న నొకనాడు శ్రీ గవర్నరుగారుగూడ కళాశాలను దర్శించి యుచ్చోజ్జ్వలమగు విద్యాభ్యాస విధానముల బరికించి మిక్కిలిగ సానందమును బొందినట్లు దక్కల కళాశాలా నిర్వాహకులకు దెల్పుటయే గాక యూ ప్రతిష్ఠాపనాభివృద్ధిని గూర్చి యాశీర్వాదము నొసంగియున్నారు. ఆ కళాశాల మన కలవ్రుల సద్వినిర్ధాంల యందును మనకు సమీపముననే యున్నది. మనసాంఘికుల యెడ సంతతము ననురాగయుతులగు సజ్జనశ్రేణిచే బరిపాలింపబడుచున్నది. అన్నిట ఆరితేరిన భనుగు జీతముల నిర్ణయించి విద్యగరపుచున్నారు. ఆకళాశాలలో మనబాలురు విద్యగరచుట ముఖ్యము. మనమి లాభము బొందమేని మార్గమవలంబించి మనగంక్షించుట సరియుండదు. నేత్రములను చేసుకొని మూగికొని భంగపడిన వారము మనగనము. గావున విశ్వబ్రాహ్మణబాలుర కొందరి నట్టి విద్యగరచుటకై బంపి, వలయు చేసి వారికి ధనసహాయమును గూడ జేయుట మన కెంతయు శ్రేయోదాయకము. ఆకళాశాలను కేవలము విశ్వబ్రాహ్మణ సాంఘికుల నిమిత్తమై ప్రతిష్ఠింపకున్నను మన కులవృత్తులలో ముఖ్యమగు పంచలోహ కార కరములగు వానిని గాలాను గుణ్యములగు పద్ధతుల ననుసరించి వృత్తికై నేర్పుకొని వచ్చుటయే ప్రముఖార్థముగా గలిగియున్న యాంధ్రజాతీయ కళాశాలాధికారులకు నేను సదా వందనము లాచరింపుచుందును.

మన సాంఘికాచారములను గూర్చి యొకింత విచారణసల్పుదము. అన్ని వర్ణములకంటె మనవర్ణము శాఖోపశాఖలచే భిన్నమై యున్నదని పలువురు భా

వింతురు. ఆభావము సరిఅయినది కాదని ఈ మహాజనసభలే ఋజువుచేయుచున్నవి. మన మతభావములనేకములు తక్కిన సంఘములవారి భావములతోనే కీభవింప కుండుటచేతను సాంఘిక సమ్మేళనమున మనవారితరులతో తరుచుగ మిశ్రమము కాకుండుటచేతను మన సాంఘిక [illegible] యున్నారు.

మనతోడి [illegible] వివిధాభిప్రాయులయి యుండిరి. [illegible] వలనను [illegible] భారతీయులకు సహజము. ఇటువంటిదియే.

ఇట్లనుటచేత మనసంఘమునందు శాఖోపశాఖలు లేవని నేను వక్కాణించుటలేదు. శాఖాభేదములు కొలదిగనున్నవి. వానిని ఇతరులు అతిశయోక్తులచే హెచ్చించి బలుకుచున్నారు. ఇతరవర్గములందున్నన్ని శాఖాభేదముల కంటె మనలో సంకరమెక్కువగ లేదు. అయినను కొలదిగనుండెడు వానిగతి యేమి? అది మనము [illegible] చేతను, మన జీవితమార్గముల బట్టి దూరప్రదేశములకు పోవువారము గాక పోవుటవలనను, ఎక్కుడ నన్యసంపర్కము గలుగనియుని [illegible] పట్టుకొనువార మగుటవల్లను, నింక పాటింపబడుచున్నవి. ఈ [illegible] ప్రారంభమైనదానిగ నవి చాలమట్టుకు [illegible] యున్నవి. సాంఘిక జీవితరీతుల చేతను, గడుపరాని ఆచారభేదములచేతను, [illegible] మొదలతప్ప మన సాంఘిక [illegible] ఏకీభవించుట యసంభవము కాదు. గ్రామభేదమును, తాలూకాభేదమును, జిల్లాభేదము, పాటింపవలసినవి [illegible]. ఈవిషయములో ప్రత్యేకతీర్మానము [illegible] ప్రమాణములు, దీక్షలు, కేవల మితర సంఘసభల ననుకరించుటకై ప్రతిపాదనలు చేసి, వృథా వాదనలలో కాలయాపనమును, ఉద్యమ [illegible] కార్యభంగమును గావించుట అంతగా వాంఛనీయము గాదు.

మతవిషయమునందు గాను రాను, మనవారు మిక్కిలి నిరసనను జూపుచున్నారనుట శోచనీయము. మన సంఘౌన్నత్యమును, దేశౌన్నత్యమును మతమువలననే గలిగెనని జ్ఞప్తినుంచుకొనవలయును. నానామూఢవిశ్వాసములచే నిండిన యాచారములు మతముగ బరిగణించి నేను మాట్లాడుట లేదు. ఆధ్యాత్మికవిద్యను గలుగుట ప్రస్తుత లౌకిక జీవితమార్గముల కొకింత భిన్నముగ నున్నను, జాతీయ పారమార్థిక భావములను, నాచారములను, గాపాడుట సమంజసము. పారమార్థికమును బూర్తిగ వదలితిమేని మన జాతీయత భ్రష్టమగును. అప్పుడు జీవములేని యంత్రము మాదిరి మన సంఘము నిరర్థకమై పోగలదు. కావున వేదాధ్యయనాదుల బ్రోత్సహించి వానిని సంరక్షించుచు, నదృశ్యముగాకుండ గాపాడవలయును. అందునిమిత్తమై వివాహకాలములందును, ఉపనయనములందును, ఆయా మతధర్మములనుగూర్చి యుపన్యాసములు జరుపుట, వేద వేదాంత ధర్మశాస్త్రపరిచయము గలవారిని సన్మానింపుచుంట మనకు తప్పనివిధి. క్రమముగ నట్టివిద్యల నార్జించు వారలకు పరీక్షల నేర్పాటుచేయుటకును, సత్కరించుటకు, మనము పూనుకొనవలయును. ఈవిద్యలను తగురీతిని బ్రోత్సహించితిమేని మన యజ్ఞానమును, మూఢాచారమును, దూరమగును. ఐకమత్య మలవడును. సంఘము బలసమన్వితమగును. ఇట్టుల వివిధ ప్రయత్నములచేత సంఘమును అభివృద్ధిగ దెచ్చి పూర్వగౌరవస్థితికి దెచ్చుటకు సదుపాయముల నేర్పరుపబడవలసియున్నది. ఆ యావిషయముల జర్చించి తీర్మానించుటకు మీరెల్లరును విజయము చేసియుండిరి. కావున నేనింక కాలహరణము గావింపక ఒక్క సంగతినిగూర్చి ప్రశంసించి యీప్రారంభోపన్యాసమును ముగించెదను. మహాసభలందు జరుపబడు తీర్మానములను, సంఘాభివృద్ధిమార్గములను బోధింపుచు వాని నాచరణయందు బెట్టుమార్గముల సాంఘికులకు దెలుపుటకై ప్రవాసకోపన్యాసకులు ముఖ్యముగ గావలయును. మనవలెనే సంఘాభివృద్ధికై పాటుపడు వివిధ ప్రతిష్ఠాపన నిర్వాహకులు సంచారిక కార్యదర్శులను ప్రవాసికోపన్యాసకులను నియమించి తమతమ యాశ్రితములను నచిరకాలమున సంఘమున వ్యాపింపజేసి సఫలమనోరథులగుచున్నారు. యీమార్గమునే మనమును అనుసరింపవలసి యున్నది. సాధారణముగ

అందరు తమతమ గ్రామాదులందలి విషయములను ప్రకటించి సర్వవిధముల సాంఘికులకు దోడ్పాటునొసగ గూర్పగలరని ప్రార్థించుచున్నాను.

పౌరుషేయాన్వయ మహాసభ్యులారా! మీ మీ మనంబుల నుద్బోధించు శ్రద్ధా ముఖ్యమును స్వసంఘాభిమానంబును దృఢీకరించి సమష్టి యభ్యుదయమునకై పరిశ్రమ జేయుడు. అచ్చటచ్చట నొక్కొక్కరు విద్యాధికులైనను, ధనాఢ్యులైనను, భాగ్యవాన్వితులైనను, సమష్టిని దృప్తినొందఁగాదు. స్వసంఘశ్రేయము నాలోచించువారికైనను బహుకాల ధురీణులై సాంఘికులు వెలయనట్లు మీరందరును పాటుపడుడు. విశ్వబ్రాహ్మణు లెక్కడెక్కడ దైన్యముగ నున్నను సహాయ్యము చేయ వలయునట్లుడు. మన సాంఘికులచే ననేక రీతుల సహాయ్యమును పడయు నితర సాంఘికు లనేకులు గలరుగాని పౌరుషేయుల దోడ్పాటుచే నున్నతిగాంచిన పౌరుషేయులు కొందరు. ఇది లోకసామాన్య వర్తనకు విరుద్ధముగ నున్నది యెట్టాచరణలోనికి వచ్చెనో యద్భుతముగ నున్నది. యీ విపరీతస్థితిని బాపుటకై మీరెల్లరును బూనుకొనుడు. మేలుకొందుడు. అదనును విడువకుడు. కార్యసిద్ధియగువఱకును విశ్రాంతికై జూడకుడు. నే యిమాటలుకను నిదియే నామనవి. నాప్రార్థనము. సర్వేశ్వరుడు మీ నదీప్సితముల శీఘ్రఫలప్రదములుగ నొనర్చుగాత.

రిపోర్టు.

అనంతరము కార్యదర్శి బ్రహ్మశ్రీ పొన్నవల్లి వెంకటరత్నయ్యగారు కార్యనిర్వాహణ సంఘరిపోర్టును చదివిరి. కార్యనిర్వాహణసభ్యులు 25 గురు కలరు. గత రెండుసంవత్సరములలో రెండు సభలుమాత్రము జరుపఁబడెను. సాంఘికు లెవ్వరును రాకుండుటచే 4—1—14 తేదిని సభ నిలిపివేయఁబడె

ము. సంఘ చట్టముల ప్రకారం ధనాగారాధిపతి శ్రీ పోతకమూరి రామబ్రహ్మంగారు జామీను కాంపు వ్రాసి ఇయ్యనందున సేవింగ్సు బ్యాంకినుండి సొమ్ము తీసికొనుటకు వీలులేక పోయినది. శ్రీ కొండివర్తి వీరభద్రాచార్యులుగారు ప్రధానోపాధ్యాయులుగా నందిగామకు వెళ్లుట మన కానందదాయకము. వారు కార్యస్థానమునకు దూరముననుండుటవలన ముఖ్యమగు కార్యభారము భాగములేని విల్లువలె నున్నది. సంఘముయొక్క ఆదాయ వ్యయములను తెలుపుటకై 1—2—12 మొదలు 14 సంవత్సరమాకరువరకు సంఘపు లెక్కలను తనిఖీచేసిన బలభద్ర కోటయ్యగారి రిమార్కు నిందు పొందుపరచుచున్నాను. ఆఅవసభయందు ప్రబోధిని సహాయభృతికి వాగ్దానమును చేసి చాలమంది నష్టము కలిగించియున్నారు. చందాదారులు 162 వి. పి. లను త్రిప్పివేసి నష్టము కలిగించియున్నారు. సాంఘికులు పూర్ణముగ నభిమానమును జూపవలయును. అనునవి ముఖ్యాంశములు.

1912 సం॥ మొదలు, 1913సం॥ నవంబరుచివరవరకు

జమ		కర్చు.	
మూలనిధి	104- 2-0	ప్రబోధిని	126-13-0
ధర్మచందా	27- 0-0	పోస్టేజి	10- 0-6
పుస్తకముల అమ్మకము	0-13- 0	విద్యార్థులకు	172-15-0
భాండాగారము	63- 0-0	పాఠశాలలకు	45- 3-0
వివిధం	7- 7-0	ముద్రణ	14-12-0
ప్రబోధిని	18- 0-0	ప్రయాణం	61-10-6
గతవత్సరనిలువమొత్తం	2205- 4-8	స్టేషనరీ	1-13-9
		టెలిగ్రాములు	2- 1-0
	2425-10-8	వివిధం	12-11-6
కర్చు	465- 8-3	పుస్తకములుకొనుట	17- 8-0
నిలువ	1960- 2-5	మొత్తం	465- 8-3

1913 సం॥ మొదలు, 1914సం॥ నవంబరుచివరవరకు

జమ		ఖర్చు.	
మూలనిధి	15- 0-0	ప్రబోధినికి అడ్వాన్సు	35- 0-0
ధర్మచందాలు	13- 0-0	పోస్టేజి	2- 2-3
పుస్తకభాండాగారము	24- 0-0	టెలిగ్రాములు	0-13-6
గతసం॥ నిలువ	1960- 2-5	స్టేషనరీ	1- 0-0
		పుస్తకములుకొనుట	11- 5-0
నిలువ మొ	2012- 2-5		
రావలసినబాకీలు	980- 0-0		50- 4-9
	2992- 2-5		
ఖర్చు	50- 4-9		
	2941-13-8		
11,12,13 సం॥ కంట్రాక్టు; అప్పులు యిచ్చినది.	2823- 0-0		
నిలువరొక్కం	118-13-8		

రిమార్కు.

శ్రీ కృష్ణా గుంటూరుమండల విశ్వబ్రాహ్మణ సమాజ కార్య నిర్వాహణ సంఘపులెక్కలను తనిఖీచేసితిని.

1913సం॥ డిశంబరుప్రారంభము 1914 సం॥ నవంబరు చివరవఱకు జమాఖర్చును విమర్శింపగా నీరెండు సంవత్సరములందును జమఅయిన మొత్తము

272—6—0 అందులో ప్రబోధినిసంబంధముగు జమపోను 256—6—0 మాత్రమే. కార్యనిర్వాహణసంఘ సంబంధమైన జమ. ఇందుండి ఖర్చుపడిన మొత్తము 515—13—0 దీనినిబట్టి విచారింపగా రెండుసంవత్సరములందును సంఘము పూర్వపుటాదాయమునుండి 261-7-0 ఎక్కువ ఖర్చుపడినట్లు నిర్ణయమగుచున్నది. ఈయెక్కువ ఖర్చు మొత్తమునకై 200—0—0 సేవింగ్సుబ్యాంకి నుండియు, 16—9—4 శక్రటరీగారియొద్ద నిలువయున్న రొక్కమును మొత్తముమీద 236—9—4 ఖర్చుపెట్టబడినది. కావున నిప్పటికి సంఘముతరపున 24—13—8 రొక్కము అప్పుచేయబడినది. ఇందుకు కారణము సేవింగ్సుబ్యాంకిలోనున్న 143—11—4ల నుండి సొమ్ము తీసుకొనక పోవుటయే. ఈనిలువసొమ్మునుండి 24—13—8 అప్పుతీర్చినయెడల 118—13—8 నిలువయుండును.

ఈ ఆదాయముగాక సంఘమునకు రావలసిన బాకీలకై పత్రములరూపమున 282—0—0 లును, భూములవలన ఆదాయము సుమారు 40—0—0 లును జమకావలసియున్నది. కేవల పత్రముల రూపముననును వాగ్దానరూపమునను న్న సొమ్ము సద్యఃకాలమున కుపయోగించునది కాదు. కావున ప్రస్తుతము ఈ సంఘధనము 118—13—8 మాత్రమే వుపయోగానుగుణ్యమని చెప్పవచ్చును. దీనిలో 62—5—1 ప్రబోధిని సంబంధముగు అప్పునుతీర్చుటకై వ్యయముచేయవలసివచ్చినది. కావున 56—8—7 మాత్రమే సంఘమున నిలువయున్నట్లు చెప్పవలసియున్నది.

తీర్మానములు.

---

1 వ. తీర్మానము:—ఆధునిక నాగరికమును వినాశము చేయజూచు ఐరోపా మహాసంగ్రామమును నివారింపయత్నించి అది సమకూరమిచే మార్గాంతరము లేక కేవలము రాజధర్మరక్షణకై యుద్ధమునకుదిగిన మన చక్రవర్తియగు పంచమజార్జిప్రభువునకు జయము కలుగుగాకయని యీసభ్యుల ముఖ్యాపేక్ష

చేయు. దీనిని లేఖాపూర్వకముగా గవర్నరుగారికి తెలుపుటకు సభవారు తీర్మానించుచున్నారు.

ప్రేరేపకులు, స్వర్ణ నిత్యానందముగారు. ఆమోదించువారు, కొండిపర్తి వీరభద్రాచార్యులు గారు. బలపరచువారు, శ్రీగిరి చన్నబసవయ్యశాస్త్రి గారు

2 వ. తీర్మానము:—శ్రీ కృష్ణా గుంటూరు మండల విశ్వబ్రాహ్మణ సమాజ ధనాగారాధిపతులును, పండిత శిఖామణులును నగు బ్రహ్మశ్రీ పండిత యిలవర్తి ఆంజనేయశాస్త్రిగారు కీర్తిశేషులగుటవలన నీసభవారు మిగుల చింతిల్లుచు, వారి మరణమువలన పౌరుషేయసంఘము పునరలభ్యమగు సత్వమును కోల్పోయినదని సభవారు నమ్ముచున్నారు.

ప్రేరే-వడ్డెపాటి నిరంజనశాస్త్రిగారు. ఆమో-కొండిపర్తి వీరభద్రాచార్యులు గారు. బల-పోతకమూరి రామబ్రహ్మం గారు; బలభద్ర కోటయ్య గారు; శ్రీగిరి చన్నబసవయ్యశాస్త్రి గారు.

3 వ. తీర్మానము:—మన రాజప్రతినిధియగు శ్రీ హార్డింజి ప్రభువుగారి పుత్రుడగు లెప్టినెంటు హార్డింజిగారు సామ్రాజ్య గౌరవ రక్షణార్థము అత్యంతము గు శౌర్యముతోడ పోరాడి ఐరోపా మహాసంగ్రామము మధ్యనుండి వీరస్వర్గము నారోహించినందులకు గర్వపూరితు లయ్యును మన ప్రియసోదరుని గోల్పోయినందులకై చింతిల్లుచు తమ సానుతాపమును సగౌరవముగా శ్రీ వైస్రాయిగారికి తంతిమూలమున తెలియచేయుటకు సభవారు తీర్మానించుచున్నారు.

ప్రేరే-కొండిపర్తి వీరభద్రాచార్యులుగారు. ఆమో-స్వర్ణ నిత్యానందం గారు. బల-పోతకమూరి రామబ్రహ్మంగారు, బలభద్ర కోటయ్యగారు.

4 వ. తీర్మానము:—మనసంఘమును మిగుల దుర్బలస్థితికి దెచ్చుచున్న అతిబాల్య అతివృద్ధవివాహములను కన్యా వరశుల్కములను నిరసించుటయందు సాంఘికులెల్లరును దీక్షానిరతులై బరగవలయునని సభవారు తీర్మానించుచున్నారు. అనగా బాలురకు 18 సం॥ములకు పూర్వమును, బాలికలకు 10 సం॥ములకు పూర్వమును వివాహముచేయరాదని సభవారి అభిప్రాయము.

ప్రేరే వడ్డాది నిరంజనశాస్త్రిగారు. ఆమో కాశీసుబ్రహ్మణ్య శాస్త్రిగారు. బల శ్రీరాం రాజశేఖరంగారు.

5 వ. తీర్మానము:— వివాహోపనయనములందు ఆయా ధర్మములనుగూర్చి యుపన్యాసములను జరుపుచు బ్రహ్మచర్య గార్హస్థ్య ధర్మములను సాంఘికులు సవిధానముగా ఆచరణలోపెట్టునటుల ప్రోత్సహింపవలెనని సభవారు తీర్మానించుచున్నారు.

ప్రేరే కాశీ సుబ్రహ్మణ్య శాస్త్రిగారు. ఆమో కొండిపర్తి వీరభద్రాచార్యులుగారు. బల స్వర్ణ నిత్యానందముగారు.

6 వ. తీర్మానము:— పౌరుషేయవృత్తుల నిరూపించు విధి విధానములను వివరముగ దెలుపు తెలుగుగ్రంథ మొకదానిని రచింపఁజేయుటకై పోటీ పరీక్షను నియమించి తత్పరీక్షానియమముల నీక్రింద నిర్ణయించుచున్నారు.

(1) పైగ్రంథమునందలి ముఖ్యాంశముల కధికారములు విశదముగ క్రోడీకరింపవలయును.

(2) అట్టి గ్రంథములలో నుత్తమ మగుదానిని తగు లీల సంస్కరించిగాని, లేకగాని ప్రకటించుటకు సంఘమువారు అధికారముకలిగి యుందురు.

(3) అట్టి యుత్తమ గ్రంథమును రచించినవారికి రు 116-0-0 విరాళ మియ్యబడును.

(4) ఈ పోటీపరీక్షకు వచ్చే గ్రంథమును విమర్శించు అధికారుల నిర్ణయించుటకు సంఘమువారి కధికారముండును.

(5) ఈగ్రంథము 1915 సంవత్సరము నవంబరు 15 వ తేదీలోగా కార్యస్థానమునకు చేర్చవలయును.

ప్రేరే-కొం. వీరభద్రాచార్యులుగారు. అమో-వ. నిరంజనశాస్త్రిగారు బల-స్వర్ణ నిత్యానందం గారు.

7 వ. తీర్మానము:— మనవర్ణపు బాలురను కనీసము పండ్రెండు సంవత్సరములు వచ్చువరకును కర్మవిద్యలయందు ప్రవేశపెట్టక సామాన్యవిద్యను చె

ప్పించి అనంతరం ముద్యోగాభిలాషులుగానివారిని వారివారి కనువగువృత్తులయందు ప్రవేశపెట్టవలయుననియు, సర్వవిధముల సాంస్కృతియవిద్యాభ్యాసమును అత్యావశ్యకమని నమ్ముచు ఏతద్వ్యాపకమును ప్రోత్సాహ మొసంగవలెననియు, చేసిన గత మహాజనసభాతీర్మానమును పూర్ణముగ నాచరణలో పెట్టవలెనని సభవారు తీర్మానించుచున్నారు.

ప్రే. రే.-స్వర్ణ నిత్యానందముగారు. ఆ. మో.-కోం. వీరభద్రాచార్యులు గారు. బ. అ. వడ్డెపాటి కోటయ్యగారు.

8 వ. తీర్మానము:—బాలురకువలెనే బాలికలకు ఉచితములగు విద్యలను గఱపుచు ముఖ్యముగ వైద్యశాస్త్రము, నారోగ్యశాస్త్రము, గృహనిర్వాహణశాస్త్రము, మున్నగువానిని బోధించుచుండవలెననియు, ఈసభవారు తీర్మానించుచున్నారు.

అనుబంధము.

శ్రీ. నరసాపురము తాలూకాభివృద్ధిసంఘమువారి స్త్రీల పోటీపరీక్షలో జయమొందిన విశ్వబ్రాహ్మణ బాలికలలో నున్నతపదవి ననుభవించినట్టి యిద్దరు బాలికలకు బహుమతులిచ్చుకొరకు 25-0-0 లును ఈసభలో ప్రత్యేకము వసూలుచేయబడిన రు 25-0-0 యు. రత్నమ్మ బహుమతికొఱకును కట్టిపెట్టుటకు కార్యనిర్వాహణ సంఘమున కధికార మియ్యడమైనది.

ప్రే. రే.-కొలకలూరు చన్నబసవయ్యగారు. ఆ. మో.-పులికొండ వరబ్రహ్మంగారు. బల.-స్వర్ణ నిత్యానందంగారు, యీలమర్తి బసవయ్యగారు, చింతాడ చిట్టియ్యగారు, వ. నిరంజనశాస్త్రిగారు.

9 వ. తీర్మానము:—మూలనిధి కార్యనిర్వాహణసంఘముతరఫున ప్రత్యేకము వసూలుచేయుటకు గ్రామసమాజము లింకను అంతటను యేర్పడనందున 1915 వ సంవత్సరముకూడ మూలనిధి వసూలును మునుపటివలెనే కంట్రాక్టిచ్చుటకు సభవారు తీర్మానించుచున్నారు. 1915 సం॥ గుంటూరుజిల్లా రు425 లకు బ్రహ్మశ్రీ చింతాడ చిట్టియ్యగారికిని, కృష్ణాజిల్లా రు375 లకు బ్రహ్మశ్రీ వానపాముల వీరాచార్యులుగారికిని వేలముపాటమీద కొట్టివేయుడమైనది.

ప్రేరే-కొం. వీరభద్రాచార్యులుగారు. ఆమో-పొన్నపల్లి వెంకటకృష్ణయ్యగారు. బల వ. నిరంజనశాస్త్రిగారు. బలభద్ర కోటయ్యగారు, కో సూరి నాగభూషణంగారు.

10 వ. తీర్మానము:— మనవారుచేయు పావన శిల్పవిద్యలను అభివృద్ధికి దెచ్చుటకు సాంఘికులను ప్రోత్సాహపఱచుటకై శిల్పవస్తుప్రదర్శనములు తిరిగి నెలకొల్పబలపఱచుటయు, శిల్పవాస్తుశాస్త్రములు సేకరించి పుస్తకభాండాగారమును వృద్ధిచేయుటయు, దేశోపకారకారణములగు శిల్పశాస్త్రగ్రంథములను ప్రకటించుటయు, అవసరమని యీసభవారు తీర్మానించుచున్నారు.

ప్రేరే-వ. నిరంజనశాస్త్రిగారు. ఆమో-శ్రీరామ రాజశేఖరం గారు. బలప. కానికొండ వెంకట రాఘవాచార్యులుగారు, పోతకమూరి సుబ్రహ్మణ్యంగారు, స్వర్ణ నిత్యానందముగారు.

10 వ. తీర్మానానుబంధము:— శిల్పశాస్త్రాది ప్రత్యేకవిద్యలయందు పరిశ్రమచేయు విద్యార్థుల ప్రోత్సాహముకొఱకు పరిషత్తును సాధ్యమైనంత త్వరోగా స్థాపించవలయునను గతమహాజనసభాతీర్మానమును ఈసంవత్సరము ఆచరణలోనికి దెచ్చుటకును ఆపరిషత్తుకు సంబంధించిన కార్యమునంతయు నెరవేర్చుటకు బ్రహ్మశ్రీ అడుగుల శేషయ్యగారిని కార్యదర్శిగా కోరుటకు సభవారు తీర్మానించుచున్నారు.

ప్రేరే-వ. నిరంజనశాస్త్రిగారు. ఆమో-అడుగుల శేషయ్యగారు. బలప బలభద్ర కోటయ్యగారు.

11 వ. తీర్మానము:— ఆచార్యశబ్దమును విశ్వబ్రాహ్మణులు తమ నామములకు చేర్చుకొనుటకుమారుగా ఆసారిపదమును చేర్చుకొనుట మంచిదని గవర్నమెంటువారు పడిన యభిప్రాయమునుగూర్చి సంకోచింపవలసినవారమై నిజస్థితిని తెలుపుటకై ఇందుతో జొందుపఱచిన విజ్ఞాపనమును గవర్నమెంటువారికి బంపుటకు సభవారు తీర్మానించుచున్నారు.

ప్రేరే-వ. నిరంజనశాస్త్రిగారు. ఆమో-స్వర్ణ నిత్యానందముగారు బల- కొం. వీరభద్రాచార్యులుగారు.

12 వ. తీర్మానము:—ప్రబోధినిని పునరుద్ధారణ చేయుటకు సభవారు తీర్మానించుచున్నారు. సహాయనిధిబలము నాశించియు సబ్ ఎడిటరుగారు నెలకు రు 12-0-0 భృతిని తీసుకొని ప్రబోధినిని ఎప్పటియట్లె మహాజనసభతరపున జరుపుటకు కార్యనిర్వాహణసంఘమువారి కధికార మియ్యడమైనది.

ప్రేరే - స్వర్ణ నిత్యానందముగారు. ఆమో-కొం. వీరభద్రాచార్యులుగారు. బలపర్చిన త్రిపనపల్లి హనుమంతరావుగారు, కొమ్మూరి వెంకటరత్నంగారు, కోసూరి నాగభూషణంగారు, బలభద్ర కోటయ్యగారు.

13 వ తీర్మానము:—సంఘముయొక్క రిజిస్టర్డురూల్సుప్రకారం కార్యనిర్వాహణసంఘ మ్ముక్రిందిరీతిని యెన్నుకొనడమైనది.

ప్రసిడెంటు మేడూరు సుబ్రహ్మణ్యాచార్యులుగారు, బెజవాడ. సెక్రటరీ శనగపాటి కోటయ్యగారు, బెజవాడ. ధనాగారాధిపతి కంచేపు వెంకటసుబ్బయ్యగారు కొల్లూరు.

కార్యనిర్వాహణసభ్యులు కృష్ణాజిల్లా:—శనగపాటి వెంకయ్యగారు, నందిగం. దీవి సాంబమూర్తిగారు, అవనిగడ్డ. శ్రీగిరి చన్నబసవయ్య శాస్త్రిగారు, బందరు. టి. వి. రాఘవాచార్యులుగారు, బెజవాడ. శనగపాటి మల్లయ్యగారు వెలగలేరు. కొండివర్తి త్వష్టబ్రహ్మంగారు, పెడన. గొర్తి లక్ష్మీనరసింహంగారు, బెజవాడ. కాకుమాను శ్రీమరాచార్యులుగారు, బందరు. కొండివర్తి వీరభద్రాచార్యులుగారు, నందిగం.

గుంటూరుజిల్లా:—విప్పర్ల సుబ్బయ్యగారు, ఒంగోలు. పోతకమూరు కోటయ్యగారు, పొన్నూరు. పొన్నపల్లి వేంకటరత్నయ్యగారు, తెనాలి. వడ్డెపాటి నిరంజనశాస్త్రిగారు, దుగ్గిరాల. శ్రీరాం సుబ్రహ్మణ్యంగారు, గుంటూరు. అడుగుల శేషయ్యగారు, భట్టిప్రోలు. వేల్పూరు వెంకటాచార్యులుగారు, చావట్ల స్వర్ణ నిత్యానందంగారు, కారంచేడు. పోతకమూరి రామబ్రహ్మంగారు, కొల్లూరు. కొండివర్తి సుబ్బారాయుడుగారు, నూతక్కి.

అనుబంధము:—క్రొత్త కార్యనిర్వాహణ సంఘమువారి క్రిందివిధముగ 1935 సంవత్సరమున కప్పుచేయుట కధికార మియ్యవమైనది. కార్యనిర్వాహణ సం

పత్రికర్చులు రు 100 లున్ను. ప్రబోధినికి సహాయనిధి ప్రత్యేకము వసూలు చేయబడిన సొమ్మున్ను వాగ్దానమైన సొమ్మున్ను, బాలిక బహుమతికై ప్రత్యేకము వసూలు చేయఁబడిన రు 25 లున్ను, ప్రబోధిని మున్నగు అప్పులుతీర్చుటకున్ను, తీర్మానముల నాచరణలోనికి దెచ్చుట కధికారమియ్యఁదమైనది.

ప్రే-కే కొం. వీరభద్రాచార్యులు గారు. ఆమో వ. నిరంజనశాస్త్రిగారు బల పా. వెంకటరత్నయ్యగారు.

14 వ. తీర్మానము:— ఋుంజలపాండ్రు సంఘోపకార కార్యములయందు తోడ్పడుటకు నిరాకరించినందున ఒంగోలుమహాజనసభవారు పాండ్రను నిరాకరించియున్నారు. తిరిగి పాండ్రు మహాజనసభవారి యంగీకారము వడయ ప్రయత్నించవచ్చుననియు, అప్పుడు వారివిషయము విచారణయందు పెట్టబడుననియు, అంతవఱకు ఖలదనియు సభవారు తీర్మానించుచున్నారు.

ప్రే-వ. నిరంజనశాస్త్రిగారు ఆమో - కొం. వీరభద్రాచార్యులు గారు. బల - కో. నాగభూషణాచార్యులు గారు.

అంత్యోపన్యాసము



మహాసభ్యులారా! అల్పప్రజ్ఞావంతుఁడనగు నన్నీయాసనంబున నిలిపిపోరుషేయసంఘ సంస్కరణాభిలాషులగు మీరెల్లరును నుదయమనక మధ్యాహ్నమనక రాత్రియనక తీవ్రదీక్షాపరతంత్రులై కార్యనిర్వాహణ మొనర్చితిరి. మీయభిమానమును సంఘప్రేమమును ననుపమానములు. ఈగుణరాజములు మహాజనసభాకార్యములందు జొన్పబడుటచేత నాయల్పప్రజ్ఞవలన గలిగియుండు లోపములనెల్ల గప్పిపుచ్చి సభను జయప్రదముగ నొనర్చినవి. మున్ముందు నేనెట్లీసభను నడుపగలనాయని భీతిల్లితినిగాని మీయందఱి సహకారము తోడను పని యొనర్చుట నాకతిసులభమైనది. అందుకొఱకై మీకనేకవందనములు సమర్పించెదను.

ప్రబోధిని.

ఈ కొల్లూరు విశ్వబ్రాహ్మణ బాలసమాజమువారు కొందఱిచే నుపేక్షింపబడి నశించుచున్న కులమాతృసేవంబను ఆశాలతను నిలుపబెట్టుచు నందులచేతను బూజలనందునటుల నొనర్చిరి. సంవత్సరమునకు పైగా మూర్ఛావస్థనుండి ప్రాణములు వీడినదోయన జీవచ్ఛవముదక్కయున్న ప్రబోధినీ పత్రికారాజము వీరి సంకల్పబలముచేతనే ప్రబోధింపబడినదని చెప్పనొప్పును. ఈనష్టమైపోయినమూలనిధినిసూర్చి సాంఘికులు విచారించి యిద్దానిని బలపఱచి యిట్లింపుటకును నీ బాలసమాజమువారే కారకులు. పూర్ణవిద్యాభ్యాసమునోవలుచు గాలానుగుణ్య వర్తనములచే బెంపొంది సంఘమును నచిర కాలముననే తేజోవంతముగ వెలయింపజాలు విద్యార్థులనేకు లీసభయందు కలకలలాడు మోములతో గానవగుచుండిరి. భాషలకెల్ల మాతృభాషయగు సంస్కృత వాణిని సేవించి వర్ధిలు సంస్కృతభాషావిశారదులు నిందాసీనులై యుండిరి. సమస్తశాస్త్రములందును ప్రవీణులగు ధీయుతులనేకు లీసభయందుపవిష్టులైరి. అట్టియీసభాకార్యములు నిమిత్తమాత్రముచే నేనిచ్చట నిలిచి జయవంతమయ్యెనని సంతసింపుచు మీయెడల గృతజ్ఞతను దెల్పుచున్నాడను.

ఈసభాకార్య నిర్వాహకులగు బాలసమాజమువారి కార్యనిర్వహణ కౌశలము, దీక్షారతియు, చక్కని నియమములును మాననీయములు. సర్వకార్యములును గడియారపుగతిని నడిపింపబడినవి. మీయందఱి పక్షమునను వారికి వందనములదెలుపుచున్నాడను.

ఈ సభామంటపమునందేమి, సన్మానకార్యస్థానములందేమి, భోజనశాలలందేమి సర్వత్ర సభ్యులకు సమస్తసౌకర్యముల జేకూర్చెను. వారివలన గలుగు తొందఱలకోర్చి తమతమవిధులను మిక్కిలి నేర్పుతో నెరవేర్చిన వాలంటియరులకును, పౌరుషేయ సేవాసంఘమువారికిని నా వందనములు.

ఓ మహాసభ్యులారా! నేనింకొక మనవియొనర్చి మీశెలవు గైకొనెద. ఇచ్చట ననేకతీర్మానములు చేయబడినవి. అవియన్నియు జాలముఖ్యమైనవియు శుభప్రదములు. వాని నాచరణలోనికి దెచ్చునట్టియు నితరులనట్లేయాచరణలోబె

శం[illegible]త్రము.

[illegible] ప్రోత్సాహదమనట్టి భారము మీయందున్నది. ఆ భారము[illegible] మహాజనసభ వారివలె సభయందే విజచివేయక సదా పూర్ణభక్తి[illegible] గ్రంథము నచిరకాలములోనే తేజోవంతముగ జేయుదురుగాక. ఈ ప్రార్థనమును మన్నించెదరుగాక.

తంతి వార్తలు.

విశ్వబ్రాహ్మణ మహాజనసభాగ్రాసనాధిపతిగారికి, కొల్లూరు, గుంటూరుజిల్లా.

(1) మీరు 31-12-14 గవర్నరుగారికి పంపిన రాజభక్తిచిహ్నములుగల తంతీవార్తకు శ్రీ వారి కృతజ్ఞతను మీకు వందనములతో తెలుపుచున్నాడను.

అంతరంగిక కార్యదర్శి, 1—1—15

(2) వారివివాహములో మీరుకనబరచిన సానుభూతికు శ్రీ వైస్రాయిగారు వందనములను తెలియజేయుచున్నారు.

అంతరంగిక కార్యదర్శి, 13—1—15

(3) విశ్వబ్రాహ్మణ మహాజనసభ వారుపంపిన రాజకీయ వర్తమానమునకు శ్రీ వైస్రాయిగారు హృదయపూర్వకవందనము లాచరించుచున్నారు.

అంతరంగిక కార్యదర్శి, 7—1—15.

